# అసలు సంగతి



స్కూటర్ శబ్దానికి ఆ వీథిలో వున్నవారు ఒక్కసారిగా దృష్టిని అటువేపు నిలిపారు. ఆశ్చర్యం! అనుమానం ఒక్కసారిగా వారిలో ప్రవేశించాయి.'ఏమిటి ఇతను ఆరు సంవత్సరాల నుంచి మన వీథిలో భిక్షమెత్తుకుని బతుకుతున్నవాడు ఒక్కసారిగా ఇలా మారడం!' అందరికీ ఆశ్చర్యం'ఈ స్కూటర్ ఎలాసంపాదించాడు, ఇంత హుందాగా డబ్బున్నవాడుగా ఎలాగ మారాడని అనుమానం ఒక్కసారిగా చోటుచేసుకున్నాయి.

ఈ విషయంపై ఆ వీథిలో ఒక సంచలనం కలిగింది.

వీథిలో అడుక్కునేవాడు ఒక ఇంటిలో వుండి ఆ ఇంటికి అద్దె చెల్లిస్తూ స్కూటర్‌పై తిరగడంపై చర్చలు ప్రారంభమయ్యాయి. ఒకరు ఇతనికి లాటరీ తగిలి వుంటుందని, లేదు రేస్‌లో జాక్‌పాట్ కొట్టాడని, కాదు. పేకాటలో ఏమన్నా సంపాదించాడని ఒక్కొక్కరే తమ అభిప్రాయాలు వెల్లడిస్తున్నారు.

అందులో ఒక పెద్దమనిషి అందరితోను ఈవిధంగా అన్నాడు-"లాటరీ లేదు, జూదాలు లేవు-అతను రాత్రీ పగలు ఇంటిలోనే వుంటాడు. కాని మధ్యాహ్నం ఒంటి గంటకు పోయి 3 గంటలకు వస్తాడు. మరలా రాత్రి 7 గంటలకు పోయి 12 గంటల లోపుగా వచ్చేస్తాడు. ఈ మధ్యలో ఇంటిలో ఏం చేస్తాడో ఏమో తెలియదు" అని వివరించాడు. ఇదంతా విన్నవారిలోంచి ఒక యువకుడు ముందుకు వచ్చి"ఈరోజు నేను అతని సంగతి అంతా తెలుసుకుంటాను"అని అన్నాడు. అక్కడే వున్న ఇంకో ఇద్దరు యువకులు కూడా'మేము నీకు తోడుగా వస్తామ'ని అన్నారు.

ఆరోజు రాత్రి ఆ యువక బృందం ఆ ముష్టివాడు ఏవిధంగా డబ్బు సంపాదిస్తున్నాడో అనే విషయంపై, పరిశీలన సాగించారు. యథాప్రకారం ముష్టివాడు, ముష్టివాడిలానే వేషం వేసుకుని పక్క వీథిలోకి పోయి

**గాడేపల్లి సోమసుందర్**

ఇంటింటికి వెళ్ళి అడుక్కుంటున్నాడు. అది గమనిస్తున్న యువక బృందం నోట మాట రాలేదు. ముష్టివాడు అడుక్కున్న అన్నం అంతా ఒక బుట్టలో ఇంటికి తెచ్చాడు. ఆ బుట్టలో వున్న అన్నం ఒక పెద్ద పళ్ళెంలో పోసుకుని ముందు వున్న కుండలోని పెరుగు అందులో గుమ్మరించి దానిలో ఉప్పు వేసి బాగా కలిపి దానిని చిన్న చిన్న ప్లాస్టిక్ సంచుల్లో నింపి పిన్నులు కొట్టి ఆ ప్లాస్టిక్ సంచులను ఒక పెద్ద సంచిలో వేసుకుని ఇంటి బయటకు వచ్చాడు. ఆ ఇంటి పైకప్పు నుండి వెంటిలేటర్ ద్వారా ఇదంతా గమనిస్తున్న యువక బృందం వెనుక గోడ మీదుగా దిగి వారి స్కూటర్ల దగ్గరకు నడిచారు. బయటకు వచ్చిన ముష్టివాడు తన స్కూటరు దగ్గరకు నడిచి స్కూటర్‌ను స్టార్ట్ చేసి బయలుదేరాడు. ముష్టివాడు కొంతదూరం పోయాక అతనికి అనుమానం కలగకుండా వెనకవున్న యువకులు రెండు స్కూటర్లపై అతనిని వెంబడించారు.

ముష్టివాడు తిన్నగా రైల్వే స్టేషన్ దగ్గర తన స్కూటర్ ఆపి లోపలికి ప్రవేశించి ప్లాట్‌ఫారంపై నిలిచివున్న రైలు దగ్గరకు వెళ్ళాడు. వెనుకనే వస్తున్న యువకులు రైల్వే ప్లాటుఫారంపై ముష్టివాడు చేస్తున్నది గమనించారు. ముష్టివాడు తన సంచిలో వున్న అన్నం పొట్లాలను రైలులోని ప్రయాణీకులకు అమ్మసాగాడు.

ఇదంతా చూస్తున్న యువకులకు అతను డబ్బు ఏ విధంగా సంపాదిస్తున్నాడో అసలు సంగతి తెలిసి ఏం చేయాలో, ఏం చెప్పాలో తెలియక నిశ్చేష్టులయ్యారు. ●


## అల్లోపతి సర్వస్వం

అల్లోపతి సర్వస్వం అనే తెలుగు పుస్తకంలో అల్లోపతి అనే ఇంగ్లీషు వైద్యానికి, నేటి వరకు వచ్చిన టానిక్కులు, టాబ్లెట్లు, క్యాప్సుల్స్, ఇంజక్షన్స్ అన్నీ సుమారు రెండు వేల మందులున్నాయి. వాటిని తయారుచేసే వారిచ్చే వివరాల ప్రకారం ఏ రోగానికే మందు వాడాలో మోతాదులతో సహా వివరాలున్నాయి. దీనితో ఇంట్లో మిగిలిపోయిన మందులు దేనికి ఉపయోగమో తెలుసుకొని అవసరమైనప్పుడు వాడుకోవచ్చును. వైద్యులు వ్రాసి ఇచ్చిన మందులు దేనికి పనిచేస్తాయో తెలుసుకోవచ్చును. అందరికి ఉపయోగించే రు. 46 ధర గల ఈ పుస్తకం ప్రచార నిమిత్తం ఇప్పుడు పోస్టు ఖర్చులతో సహా రూ. 36లకే, పంపబడును. ఈ తగ్గింపు తాత్కాలికం మాత్రమే. వీకో పుస్తకం వి.పి. పోస్టు ద్వారా పంపమని

**దేశసేవా ప్రచురణలు,**

2- ఇందిరా నగర్, వెంగళరావు నగర్ పోస్ట్,

హైదరాబాద్-500 890కి నేడే ఒక ఉత్తరం వ్రాయండి.



## నూతన యవ్వనం పొందండి



సంతానవంతులుకండి!

చర్మ వ్యాధుల నుండి విముక్తులుకండి!

దురభ్యాసముల వలన కలిగిన నరముల బలహీనత, దాంపత్య సుఖము లేక పోవుట, ఉబ్బసము, మేహ మచ్చలు, మొదలగు సమస్త దీర్ఘ వ్యాధులకు ఆయుర్వేద చికిత్స! పోస్టు ద్వారా చికిత్స కలదు.

క్యాంపులు:* ప్రతి ఆదివారం భీమవరం-షణ్ముఖ లాడ్జిలో ఉదయం 9. గంటల నుండి సాయంత్రం 6-30 గంటల వరకు.
* ప్రతి నెల 1 మరియు 16 తేదీలలో రాజమండ్రి-హోటల్ అశోకాలో కోటగుమ్మం దగ్గర మధ్యాహ్నం 12 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు.

**డా డి. మార్కండేయులు**

ఆయుర్వేదభిషక్, సెక్స్ & స్కిన్ స్పెషలిస్ట్

పార్కురోడ్, గుడివాడ - 521 301

ఫోన్స్ : ఆఫీసు : 522 నివాసం : 540